12.03.2019: PRESS NOTE on Clean Exam Campaign

# పత్రికా ప్రకటన– స్వచ్ఛ పరీక్షా ప్రచారం

మనపిల్లలకి పరీక్షలు ఒక పండగలాగా జరగాలి, యుద్ధంలా కాదు. ఒక్క పరీ క్ష ఒక పిల్లవాడి జీవితాన్ని శాసించలేదు. పరీక్షల్లో మోసం చెయ్యడం అంటే మనం దిగజారినట్టే (To CHEAT is to be CHEAP) అని మన గౌరవ ప్రధాని అన్నమాటలు స్ఫూర్తిగా తీసుకుని, ప్రస్తుతం జరుగుతున్న 10వ తర'గతి' పరీక్షల తంతుకు స్పందిస్తూ, ప్రశ్నిస్తూ, సూచనలిస్తూ సమాజహితం కోసం మేము చేస్తున్న ఒక చిన్న ప్రయత్నమే ఈ స్వచ్ఛ పరీక్షా ప్రచారం ( Clean Exam Campaign)

## స్వచ్ఛ పరీక్షలు=>స్వచ్ఛ విద్యార్థులు=>స్వచ్ఛనాయకులు=>స్వచ్ఛసమాజం

*ఒక్క అడుగు స్వచ్ఛత వైపు ప్రతీ భారతీయుడి బాధ్యత -*

స్వచ్ఛ పరీక్షల ద్వారా మాత్రమే స్వచ్ఛ సమాజం నిర్మించబడుతుంది అనే నమ్మకంతో మొదలుపెట్టిన ప్రచారమే ఈ స్వచ్ఛ పరీక్షా ప్రచారం.

ఈ ప్రచారంలో భాగంగా గత కొన్ని నెలలుగా పాఠశాల లో ఉన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహనా తరగతులు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఈ విషయంలో ఒక అడుగు ముందుకు వేసి గాంధీజీ ఆత్మ కథలో రాసుకున్న విషయాన్ని స్మరించుకుని పరీక్షల్లో చూచిరాతలకు పాల్పడబోం అని ప్రతిజ్ఞ చేసారు. *పరీక్షా హాల్ లో చెప్పే ఆన్సర్స్ తప్పులు ఉండటం వల్ల మాకు తెలిసిన వాటికి కూడా సమాధానాలు రాయలేకపోతున్నాం, జిల్లాల మధ్య ఈ ర్యాంకుల పోటీ మాలో లేనిపోని ఒత్తిడికి గురిచేస్తుంది అని ఆవేదన వెళ్ళబుచ్చుతున్నారు. అసలు పరీక్షలు రాసేది మేమా, అధికారులు, ఉపాధ్యాయులా? ఎందుకు మా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారు?* అని సూటిగా ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు, తల్లిదండ్రులు మార్కుల వేట గురించి ఆలోచించకుండా నిజాయితీ గా పరీక్షలు జరిగేలా సహకరించాలి.

భావితరాల భవిష్యత్తు బాగుండాలని కోరుకునే ప్రతీ వ్యక్తికీ ఈ ప్రచారాన్ని చేరవేయండి.

*10 వ తరగతి పరీక్షల్లో మీరు గమనించిన అక్రమాలు వెంటనే మాకు తెలియజేయండి.*

7680083399, 94411 14167 pct2050@gmail.com

## విద్యారంగం అభివృద్ధికి గత పలు సంవత్సరాలుగా కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు

బ్రెడ్ సొసైటీ, పడాల చారిటబుల్ ట్రస్ట్ , క్రియ & లోక్ సత్తా ఉద్యమసంస్థ


(చంద్రు జానకిరామ ప్రసాద్) (Bread Society)
(పడాల సూర్య ప్రసాద్) (Padala Charitable Trust)
(ఎస్ ఎస్ ఆర్ జగన్నాధరావు) (Kriya Organisation)
(ఉప్పలపాటి మాచిరాజు) (Lok Satta Organisation)




పరీక్షల్లో జరుగుతున్న అక్రమాల్లోపాలుపంచుకోం అంటూ ప్రతిజ్ఞ చేస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు